సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 25 । ఫిబ్రవరి । 2024

I



తీరంలో ఆధ్యాత్మిక శోభ

మాఘ పౌర్ణమి సందర్భంగా సాగరతీరం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. IIలో



'సిద్ధార్థ్‌రాయ్'కు స్పందన

సిద్ధార్థ్‌రాయ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తోందని హీరో దీపక్ సరోజ్ అన్నారు. IIలో



నూతన ఆవిష్కరణలు అవసరం

మధురవాడలోని గాయత్రి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'హార్డ్‌వేర్ ఎక్స్‌పో' జరిగింది. IIలో

న్యూస్‌రీల్

29లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

మహారాణిపేట: జిల్లాలో ఉప ఖజానా కార్యాలయం పరిధిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఈ నెల 29లోగా జీవన ధ్రువీకరణ పత్రాలు(లైఫ్ సర్టిఫికెట్) అందజేయాలని జిల్లా ఖజానా అధికారి వై.సుధాకరరావు ఓ ప్రకటనలో కోరారు. బయోమెట్రిక్ లేదా ఐరిష్ ద్వారా నమోదు చేసుకోవాలని, తీవ్ర అనారోగ్య పరిస్థితి ఉండి రాలేని వారు ఉపఖజానా అధికారులను సంప్రదించాలన్నారు. ఖజానా కార్యాలయ సిబ్బందిని పంపి వారితో నమోదు చేస్తామని వివరించారు. పింఛనుదారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించడానికి కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, 29లోగా సమర్పించకపోతే పింఛన్ నిలిపివేస్తామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు జీవన ప్రమాణ్ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. https://jeevanpramaan.gov.in/ppouser/ login ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా ఉప ఖజానా కార్యాలయం విశాఖలో 17,600 మందికి గానూ 2,530 మంది, భీమిలిలో 950 మందికి గానూ 175 మంది పింఛన్‌దారులు ఇంకా జీవన్ ప్రమాణ్ పత్రాలు సమర్పించాల్సి ఉందన్నారు.

జీసీసీలో 41 మందికి పదోన్నతులు



ఉత్తర్వులు అందజేస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

మహారాణిపేట: గిరిజన సహకార సంస్థ(జీసీసీ)లో 20 నుంచి 30 ఏళ్లకు పైబడి సేల్స్‌మన్ క్యాడర్‌లో పనిచేస్తున్న 41 మందికి జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతలు కల్పించి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. జీసీసీ ప్రధాన కార్యాలయంలో పదోన్నతి పొందిన ఉద్యోగులకు చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి, జీసీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. పదోన్నతలు పొందిన 41 మందిలో 39 మంది షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఉన్నారు. తమ అర్హతలు, సేవలు గుర్తించి పదోన్నతలు కల్పించినందుకు గానూ జీసీసీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. జనరల్ మేనేజర్(పరిపాలన) జె.యూస్టస్, డివిజనల్ మేనేజర్(రంపచోడవరం) జి.పార్వతీశ్వరావు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



కప్ప స్తంభానికి మొక్కుకుంటున్న జస్టిస్ భానుమతి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భానుమతి దర్శించుకున్నారు. ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆమె పేరిట అర్చకులు అంతరాలయంలో స్వామివారి అష్టోత్తరంపూజ నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. గోదాదేవి సన్నిధిలో హారతి అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదం, శేషవస్త్రాన్ని ఏఈవో పాలూరి నరసింగరావు అందజేశారు.

దివ్యాంగులకు ఉద్యోగాలు

డాబాగార్డెన్స్: కలెక్టర్ ఎ.మల్లికార్జున ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఆదేశాలతో ఐదుగురు దివ్యాంగులను పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేసినట్టు అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులైన టి.లక్ష్మమ్మ, వై.నిర్మల, వి.గంగునాయుడు, ఎల్.శివనారాయణ, ఎం.రాజేష్‌లకు నియామక పత్రాలు అందజేసినట్టు చెప్పారు.

సీనియర్లకు ఎసరు.!

- టీడీపీ తొలి జాబితాలో పార్టీ విధేయులకు మొండి చెయ్యి
- గంటా, పల్లా, బండారుకు దక్కని ప్రాధాన్యం
- పీలాకూ మొండి చెయ్యి.. దాడి కుటుంబానికి దెబ్బ
- కార్యకర్తలకు సైతం అందుబాటులోకి రాని సీనియర్లు
- గణబాబుకు సీటు కేటాయింపుపై 'పశ్చిమ'లో గరం గరం
- విశాఖ పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ రాజీనామా



మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్‌కు టికెట్ దక్కకపోవడంతో అనకాపల్లిలో టీడీపీ శ్రేణుల ఆందోళన

సాక్షి, విశాఖపట్నం : నమ్మిన వారిని నట్టేట ముంచడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని మరోసారి నిరూపితమైంది. పార్టీని అంటిపెట్టుకొని.. భుజాలపై మోస్తున్న సీనియర్లను కరివేపాకులా తీసిపడేశారు. పొత్తులో భాగంగా జనసేనతో కలిసి తొలి విడత విడుదల చేసిన జాబితా.. సీనియర్లలో కుంపటి రాజేసింది. సీనియారిటీని దృష్టిలో పెట్టుకొని మొదటి జాబితాలో తమ పేర్లు ఉంటాయని భావించిన వారంతా.. చంద్రబాబు కుతంత్ర రాజకీయాలకు బలయ్యారు. మొత్తం 94 మంది అభ్యర్థుల లిస్టులో తమ పేర్లు లేకపోవడంతో కంగుతిన్నారు. నిన్నా మొన్న పార్టీలోకి వచ్చిన వారికి సీట్లు కేటాయించడంపై సీనియర్లు అవాక్కయ్యారు.

అందరిదీ అదే పరిస్థితి..!

- ముందుగా ఊహించినట్లుగానే గంటా శ్రీనివాసరావును పొమ్మనలేక పొగపెట్టినట్లుగా చంద్రబాబు వ్యవహరించారు. సీటు మార్పు అంటూ ఊహాగానాలు వచ్చినా.. చివరికి ఆయన పేరు ప్రస్తావన లేకుండానే తొలి జాబితా సాగిపోయింది. గత ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి ఉభయ గోదావరి జిల్లాల వరకూ అన్నీ తానై వ్యవహరించిన గంటాకు మొండి చెయ్యి చూపించడంతో కేడర్ భగ్గుమంటోంది. జాబితా విడుదలైన తర్వాత గంటా ఇంట్లో ఒంటరిగా ఉండిపోయారు. ఒకరిద్దరు సన్నిహితులతో మాత్రమే మాట్లాడిన గంటా.. కేడర్, పార్టీ శ్రేణులు ఇంటికి వచ్చినా.. తర్వాత కలుద్దామని చెప్పి పంపించేశారు.
- విశాఖ టీడీపీకి పెద్ద దిక్కుగా వ్యవహరించిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తికీ తొలి జాబితాలో చోటు దక్కకపోవడంతో ఆయన మొహం చాటేశారు. పెందుర్తి సీటు పొత్తులో భాగంగా జనసేనకు ఇస్తారని ముందుగానే ప్రచారం చేశారు. అయితే.. పెందుర్తి సీటు కచ్చితంగా తనకు గానీ, కుమారుడికి గానీ ఇవ్వాలని ఇటీవల పర్యటించిన చంద్రబాబు, లోకేష్ ఇద్దరికీ బండారు విజ్ఞప్తి చేశారు. కానీ.. ఈ సీనియర్‌ని కూడా పక్కన పెట్టేలా వ్యవహరించడంతో.. కేడర్ మూగబోయింది. ముఖ్యనేతలతో సమావేశమైన బండారు.. మరోసారి అధిష్టానంతో తాడో పేడో తేల్చుకోవడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.
- విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుదీ అదే పరిస్థితి. 2019 ఎన్నికల్లో పల్లాని చంద్రబాబు పోటీలో నిలబెట్టినా.. గాజువాక నుంచి పవన్ పోటీ చేస్తున్నందున ప్రచారం కూడా చెయ్యొద్దంటూ హుకుం జారీ చేశారు. నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేసిన చంద్రబాబు.. గాజువాక రాకపోయినా పట్టించుకోని పల్లా.. పార్టీని కాపాడుకునేందుకు నాలుగున్నరేళ్లుగా కష్టపడుతున్నారు. అయినా.. పల్లాకు సీటు గ్యారెంటీ లేదని అధిష్టానం చెప్పకనే చెప్పింది. మరోసారి అధిష్టానంతో మాట్లాడి.. సీటు ఉంటుందా.. లేదా అనేది క్లారిటీ వచ్చిన తర్వాత.. భవిష్యత్తు కార్యాచరణ ఏంటనేది నిర్ణయించుకుందామని తన అనుచరగణంతో పల్లా చెప్పినట్లు తెలుస్తోంది.
- పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కనీసం పట్టించుకోని గణబాబుకు మరోసారి పశ్చిమ సీటు కేటాయించడంపై పార్టీలో అసమ్మతి జ్వాలలు చెలరేగుతున్నాయి. గణబాబుకు ఈసారి టికెట్ ఇవ్వొద్దంటూ పార్టీ సీనియర్లు తిరుగుబావుటా ఎగరేసినా.. పట్టించుకోకుండా టికెట్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసేశారు. టీడీపీలో అడ్డగోలు రాజకీయాలు జరుగుతున్నాయంటూ సన్నిహితుల వద్ద వాపోయారు. ఏ పార్టీలో చేరుతాననేది త్వరలోనే చెబుతానని ప్రకటించారు.
- అనకాపల్లిలో పార్టీకి పునాదిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు కూడా చేదు అనుభవం ఎదురైంది. ఏడాదిన్నర క్రితం జరిగిన నియోజకవర్గ సమీక్షలోనూ పీలాకే టికెట్ అన్నట్లుగా చంద్రబాబు సంకేతాలిచ్చి.. చివరి నిమిషంలో జనసేన తరఫున కొణతాల రామకృష్ణకు టికెట్ కేటాయించడంపై ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితా ప్రకటించిన వెంటనే పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. అధిష్టానం పునరాలోచన చేయకుంటే తమ నాయకుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేయడం ఖాయమని స్పష్టం చేశారు.
- వలస పక్షుల్లా.. ఆ గూటికీ.. ఈ గూటికీ తిరుగుతూ ఉండే దాడి వీరభద్రరావు కుటుంబం.. నెల రోజుల క్రితం చంద్రబాబు హామీతో టీడీపీ పంచన చేరారు. బాబు చేసే మోసాల గురించి పూర్తిగా తెలిసినా.. దాడి ఫ్యామిలీ మరోసారి భంగపాటుకు గురైంది. తనకు గానీ.. కుమారుడు రత్నాకర్‌కు గానీ టికెట్ ఇస్తానని చెప్పి.. నమ్మించి గొంతు కోశారంటూ దాడి వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. వైరి వర్గంగా భావించే కొణతాలకు టికెట్ ఇవ్వడంపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు.
- నమ్మక ద్రోహానికి నిలువెత్తు రూపం చంద్రబాబు అంటూ టీడీపీ సీనియర్ నాయకులు అనుచర వర్గాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. బాబు కొట్టిన దెబ్బకు భవిష్యత్తు కార్యాచరణపై సీనియర్లంతా సమాలోచనలు చేస్తున్నారు.

జనసైన్యం.. నైరాశ్యం!

- చిచ్చు రేపిన కొణతాలకు అనకాపల్లి సీటు ప్రకటన
- తొలి జాబితాపై రగిలిపోతున్న సీనియర్లు, ఆశావహులు
- వ్రతం చెడినా ఫలితం లేదంటూ ఆవేదన
- అధ్యక్షుడు పవన్ తీరుపై తీవ్ర అసంతృప్తి
- చంద్రబాబుకు సరెండరయ్యారంటూ నిప్పులు
- పార్టీ కార్యాలయాల వైపు కన్నెత్తి చూడని నేతలు



సాక్షి, విశాఖపట్నం: ఎన్నో రోజుల నుంచి ఊరిస్తున్న టీడీపీ–జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితా జనసైన్యాన్ని తీవ్ర నైరాశ్యంలోకి నెట్టేసింది. ఒకపక్క పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న వారికి కాదని నిన్నగాక మొన్న చేరిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు అనకాపల్లి సీటు ప్రకటించడం, మరోపక్క పొత్తులో కేవలం 24 స్థానాలే జనసేనకు కేటాయించడం వీరిలో తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తోంది. చంద్రబాబు కోసం తమను బలి పశువులను చేశారంటూ వీరు లోలోన రగిలిపోతున్నారు. పరుచూరి భాస్కరరావు ఆరేళ్ల నుంచి అనకాపల్లి సీటును ఆశిస్తూ అక్కడ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన భారీ మొత్తంలో చేతి చమురు వదిలించుకున్నారు. ఇటీవల నాగబాబు అనకాపల్లిలో నిర్వహించిన సభకు, కశింకోట మండలం విస్సన్నపేట భూముల కేటాయింపు వ్యవహారాల్లో ఆందోళనకు అవసరమైన సొమ్మును ఆయనతోనే ఖర్చు పెట్టించారని చెబుతున్నారు. దీంతో అనకాపల్లి జనసేన అభ్యర్థి ఆయనేనన్న భావన అందరిలోనూ నెలకొంది. ఇంతలో కొద్ది రోజుల క్రితం పార్టీలో చేరిన కొణతాలకు అకస్మాత్తుగా సీటు కేటాయించడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలా తనను ఆర్థికంగా వాడుకుని అన్యాయం చేశారని అనుచరుల వద్ద చెప్పుకుని కన్నీటి పర్యంతమవుతున్నట్టు తెలిసింది.

అనుకున్నదొక్కటి.. అయిందొక్కటి..

పెందుర్తి స్థానాన్ని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆశిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అరకొర సీట్ల పొత్తుతో తమకు దక్కవన్న భయం వీరిని వెంటాడుతోంది. అలాగే ఇటీవలే వైఎస్సార్‌సీపీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణదీ అదే పరిస్థితి. ఆయన ఇన్నాళ్లూ భీమిలి లేదా విశాఖ దక్షిణ సీటును ఆశిస్తున్నారు. తాజా స్థితితో తానూ ఆశలు వదులుకోవల్సి ఉంటుందేమోనన్న ఆందోళనతో ఉన్నారు. ఇక పవన్ 24 సీట్లకే అంగీకరించడాన్ని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ కూడా తప్పుబడుతున్నారు. ఇన్నాళ్లూ ఉమ్మడి విశాఖ జిల్లాలో కనీసం నాలుగైదు స్థానాలైనా జనసేనకు కేటాయిస్తారని భావించారు. కానీ పొత్తులో 24 సీట్లే ఇవ్వడం, అందులో ఒకటి కొణతాలకు కేటాయించడంతో రెండో జాబితాలో మరొకరికి మించి ఇచ్చే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు. అలా ఇచ్చినా గాజువాక లేదా యలమంచిలి స్థానాలను పవన్ సోదరుడు నాగబాబుతో అంటకాగుతున్న సుందరపు బ్రదర్స్‌లో ఒకరికి ఇస్తారు తప్ప పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారికి దక్కదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఆ నేతల్లో అంతర్మథనం

టికెట్లను ఆశించి ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి జనసేనలో చేరిన నాయకులు ఇప్పుడు ప్రస్తుత పరిస్థితిని చూసి తాము తప్పు చేశామా? అని అనుయాయుల వద్ద అంతర్మథనం చెందుతున్నారు. వ్రతం చెడినా ఫలితం దక్కలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకొర పొత్తుపై జనసేన శ్రేణులు తమ అసంతృప్తిని, ఆగ్రహాన్ని సోషల్ మీడియా ద్వారా వెళ్లగక్కుతున్నారు. చంద్రబాబు కోసం సీట్ల త్యాగాలు చేసి తమను బలి పశువులను చేశాడని, ఈ కొద్దిపాటి స్థానాలకే చంద్రబాబుకు సరెండర్ అయ్యారని నిప్పులు చెరుగుతున్నారు. తీవ్ర నైరాశ్యం, అసంతృప్తితో వీరు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. జనసేన కార్యాలయాల వైపు కన్నెత్తి చూడడం లేదు.

వైవీ సుబ్బారెడ్డికి ఘన స్వాగతం



ఎన్‌ఏడీ కొత్త రోడ్డు ప్రజలకు అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డి



అక్కయ్యపాలెం జంక్షన్ వద్ద పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న శ్రేణులు

గోపాలపట్నం/కొమ్మాది: రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై.. శనివారం విశాఖ వచ్చిన వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి విమానాశ్రయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన్ని గజ మాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ముంచెత్తారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్టీ విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు కోలా గురువులు, బొడ్డేడ ప్రసాద్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కంబాల జోగులు, కె.భాగ్యలక్ష్మి, తిప్పల నాగిరెడ్డి, అన్నంరెడ్డి అదీప్‌రాజు, సమన్వయకర్తలు కె.కె.రాజు, ఆడారి ఆనంద్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కె.సతీష్ నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, తిప్పల గురుమూర్తి రెడ్డి తదితరులు వై.వి.సుబ్బారెడ్డికి స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి బయటకు వస్తుండగా.. అభిమానులు ఆయన్ని భుజాలపై ఎత్తుకుని ప్రచార రథం వరకు తీసుకొచ్చారు. వందలాది కార్లతో ఓపెన్ టాప్‌లో భారీ ర్యాలీగా బయలుదేరిన ఆయనకు.. కె.కె.రాజు ఆధ్వర్యంలో కార్పొరేటర్లు అల్లు శంకరరావు, వావిలపల్లి ప్రసాద్ గజమాలతో సత్కరించి, పూలవర్షం కురిపించారు. అక్కయ్యపాలెం జంక్షన్ వద్ద జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పెద్దిశెట్టి ఉషశ్రీ, ఆళ్ల లీలావతి, వార్డు అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు బానాల తరుణ్ కుమార్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. సుబ్బారెడ్డిని గజమాలతో సత్కరించారు. అక్కడ నుంచి అభిమానులకు అభివాదం చేసుకుంటూ ఎండాడలోని పార్టీ జిల్లా కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. అక్కడ కార్యాలయ పర్యవేక్షకుడు జి.రవిరెడ్డి వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సుబ్బారెడ్డి.. బి.ఆర్.అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్, కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్, చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు బెహరా భాస్కరరావు, శ్రీవత్సవ్, పేడాడ రమణకుమారి, కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్‌లు, జిల్లా, రాష్ట్ర అనుబంధ విభాగాల ఇన్‌చార్జిలు, వార్డు అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు గ్రూప్–2 పరీక్ష

- హాజరుకానున్న 47,491 మంది అభ్యర్థులు
- జిల్లాలో 105 కేంద్రాల ఏర్పాటు

విశాఖ విద్య : గ్రూప్–2 ప్రిలిమినరి పరీక్షకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా వ్యాప్తంగా 105 కేంద్రాల్లో జరగనున్న పరీక్షకు మొత్తం 47,491 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్ష సజావు నిర్వహణకు గాను 105 మంది లైజన్ అధికారులు, 105 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 29 మంది రూట్ అధికారులను నియమించినట్లు వివరించారు. పరీక్ష గదిలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలను అనుమతించరాదని చెప్పారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే అభ్యర్థులు చేరుకోవాలని, ఉదయం 10.15 గంటలు దాటిన తర్వాత అనుమతించబోరని స్పష్టం చేశారు. జేసీ సూచనల మేరకు డీఆర్వో కె.మోహన్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. పరీక్షల నిర్వహణపై కేంద్రాల్లో విధులు కేటాయించిన అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

విమ్స్‌లో క్యాన్సర్ విభాగం ప్రారంభం



విమ్స్‌లో క్యాన్సర్ విభాగం ప్రారంభిస్తున్న డైరెక్టర్ కె.రాంబాబు

ఆరిలోవ: విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)లో రోగులకు మెరుగైన సేవలందించడానికి త్వరలో మరిన్ని కొత్త విభాగాలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు వెల్లడించారు. విమ్స్‌లో మెడికల్ అంకాలజీ, బ్రెయిన్ స్ట్రోక్ విభాగాలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం విమ్స్ సమావేశ మందిరంలో విలేకరులతో మాట్లాడారు. విమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కోవిడ్ అనంతరం అన్ని సూపర్ స్పెషాలిటీ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఇక్కడ అందిస్తున్న సేవలు, జరుగుతున్న శస్త్రచికిత్సల వల్ల రోజుకు ఓపీ 700 దాటుతోందన్నారు. 70 నుంచి 80 మధ్యలో ఉండే ఇన్‌పేషెంట్ల సంఖ్య సుమారు 200కు చేరిందన్నారు. శనివారం నుంచి అంకాలజీ సర్జికల్ థెరపీ, బ్రెయిన్ స్ట్రోక్ వైద్యానికి సంబంధించిన సేవలు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. రెండు మూడో రోజుల్లో గ్యాస్ట్రో ఎంట్రాలజీ, బర్న్స్ వార్డులు అందుబాటులోకి వస్తాయన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవల్లో గైనిక్ విభాగం లేకపోవడంతో.. ఇక్కడ అందుబాటులో ఉంచలేకపోయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లేని విధంగా అవయవాల మార్పిడి, పీఆర్‌పీ థెరపీ, రెండు చెవులకు కాక్లియర్ ఇంప్లాంటేషన్ సేవలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ సమయంలో అత్యవసరంగా ఇవ్వాల్సిన రూ.50 వేల విలువైన ఇంజక్షన్ ఇక్కడ ఉచితంగా అందిస్తున్నట్లు డాక్టర్ రాంబాబు వెల్లడించారు.

హై సెక్యూరిటీ నంబర్ బోర్డు లేకపోతే కేసులు

గోపాలపట్నం: హై సెక్యూరిటీ నంబర్ బోర్డులు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఉపరవాణా కమిషనర్ రాజారత్నం ఓ ప్రకటనలో హెచ్చరించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం, రాష్ట్ర రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు హెచ్‌ఎస్‌ఆర్‌పీ నంబర్ ప్లేట్లను తప్పనిసరిగా వాహనాలకు వినియోగించాలన్నారు. ఈ బోర్డులు లేని వాహనాలకు ఫిట్‌నెస్, రెన్యువల్ చేయడం కుదరదన్నారు. పాత వాహనాల కోసం మార్చి ఒకటి నుంచి సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చర్స్(ఎస్ఐఏఎం) పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

ఏ జన్మదో ఈ బంధం

ఘనంగా అనాథల వివాహం



నూతన వధూవరులతో ఏయూటీడీ షెల్టర్ల మేనేజర్లు, కార్యదర్శి ప్రగడ వాసు

అల్లిపురం: నిరాశ్రయులకు వసతి సౌకర్యం కల్పించడమే కాకుండా అనాథలకు పెళ్లి చేసి.. వారికి కొత్త జీవితం ఇచ్చిన ఘనత ఏయూటీడీ సంస్థ దక్కించుకుంది. వధువు అనిత అనాథ. ఆమె చిన్న వయసులోనే తల్లిదండ్రులు చని పోయారు. పాపా హోం, స్వధార్ హోంలో ఉంటూ ఇంటర్ వరకు కష్ట పడి చదివింది. ఆమె మేజర్ కావడంతో స్వధార్ హోం ప్రతినిధులు ఏయూటీడీ టీఎస్సార్ కాంప్లెక్స్ షెల్టర్‌కి అప్పగించారు. ఆమెకు ఓ మంచి జీవితం అందించాలనే ఉద్దేశంతో ఏయూటీడీ షెల్టర్‌లో ఉంటూ ఉపాధి పొందిన ఖాదర్ ముందుకొచ్చాడు. ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు, మేనేజర్ భాస్కర రావు, షెల్టర్ మేనేజర్ జ్యోతిర్మయి సమక్షంలో భీమ్‌నగర్ నిరాశ్రయ వసతి గృహంలో శనివారం వీరి వివాహం ఘనంగా జరిగింది. కాగా.. అనితకు ఏయూటీడీలో ఉద్యోగం కల్పించారు.

ఎస్‌ఐను కారుతో ఢీకొన్న గుర్తు తెలియని వ్యక్తులు

ఆరిలోవ: విశాఖ వేలీ స్కూల్ రోడ్డులో ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు శనివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ కారులో వెళుతున్న కొందరు వ్యక్తులు ట్రాఫిక్ ఎస్‌ఐ శ్రీకాంత్‌ను ఢీకొని వెళ్లిపోయారు. ఈ ప్రమాదంలో ఎస్‌ఐ శ్రీకాంత్ కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. అక్కడ నిలిపి ఉన్న మరో కారును కూడా రాసుకుంటూ వెళ్లడంతో స్వల్పంగా దెబ్బతింది. ఢీకొట్టిన కారు నంబర్‌ను పరిశీలించగా.. పీఎంపాలెం ప్రాంతానికి చెందిన దిగా గుర్తించినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆ కారులో ఎవరు ఉన్నారనేది తెలియాల్సి ఉంది.

నూతన ఆవిష్కరణలు అవసరం

సృజనాత్మకంగా 'హార్డ్‌వేర్ ఎక్స్‌పో'

మధురవాడ: విద్యార్థులు ప్రతి అంశంలోనూ సృజనాత్మకంగా ఆలోచించి.. నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ(ఏపీఐటీఏ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ డీవీ రామకోటిరెడ్డి పిలుపునిచ్చారు. మధురవాడలోని గాయత్రి ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈటీఈ స్టూడెంట్ ఫోరం, గాయత్రి విద్యా పరిషత్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'హార్డ్‌వేర్ ఎక్స్‌పో'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నూతన ఆవిష్కరణలకు, ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. ఈ ఎక్స్‌పోకు అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు హాజరయ్యారని, టాప్-10లో నిలిచిన నమూనాలకు స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్స్ అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే సహకారాన్ని అందిస్తామన్నారు. పరిపాలన రాజధానిగా విశాఖ అన్ని విధాలా అనువైన ప్రాంతమన్నారు. ఎక్స్‌పోలో భాగంగా 280 మంది 70 రకాల వర్కింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. సెల్‌ఫోన్ సాయంతో పనిచేసేలా రూపొందించిన అగ్రికల్చర్ రోవర్ బేస్డ్ సోలార్ పవర్, హోమ్ ఆటోమేషన్ యూజింగ్ ఏఆర్ వంటి నమూనాలు ప్రత్యేకంగా నిలిచాయి. ప్రిన్సిపాల్ ఏబీ కోటేశ్వరరావు, డీన్ మంచికంటి శ్రీనివాస్, హెచ్‌వోడీ దీపికా రాణి పాల్గొన్నారు.



నమూనాలు పరిశీలిస్తున్న సీఈవో రామకోటిరెడ్డి

డివైడర్‌ను ఢీకొన్న కారు

బయటపడిన 219 కిలోల గంజాయి

సబ్బవరం: ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం వల్ల 219 కిలోల గంజాయి బయటపడింది. ఇరువాడ సమీపంలో సబ్బవరం పోలీసులు ఈ మొత్తం గంజాయిని స్వాధీనం చేసుకోగా.. దీని విలువ రూ.10.90 లక్షలు ఉంటుందని సీఐ పిన్నంటి రమణ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. శుక్రవారం జాతీయ రహదారిపై ఆనందపురం నుంచి అనకాపల్లి వైపు వేగంగా వస్తున్న కారు ఇరువాడ జంక్షన్ సమీపంలో డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కారు బోల్తా పడి నుజ్జు నుజ్జు అయిపోయింది. స్థానికులు, హైవే పెట్రోలింగ్ వెంటనే ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించారు. సీఐ రమణ, ఎస్‌ఐ ఆర్.ధనుంజయ్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కారులో 42 ప్యాకెట్లలో 219 కిలోల గంజాయిని గుర్తించారు. గంజాయితో పాటు మూడు నంబర్ ప్లేట్లను స్వాధీనం చేసుకున్నారు. నంబర్ ప్లేట్లు మార్చి.. గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. కారులో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన సౌరభ్ యాదవ్(22)ను అదుపులోకి తీసుకోగా.. మరొకరు ఆదిత్య రాజ్‌పుత్‌సింగ్(22) పరారయ్యాడు. పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసి శనివారం కోర్టుకు తరలించారు. రాజ్‌పుత్‌సింగ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

పీఎం సభా ప్రాంగణం పరిశీలన

డాబాగార్డెన్స్: ప్రధాని మోదీ విశాఖ పర్యటనలో భాగంగా సభా వేదిక, ప్రాంగణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సభా ప్రాంగణాన్ని శనివారం జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ పోలీస్ కమిషనర్ వీఎన్ ఫకీరప్ప, హెచ్‌పీసీఎల్ సీజీఎం కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. హెలీప్యాడ్, సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మైదానంలో గుంతలు లేకుండా చదును చేయించాలన్నారు. గ్యాలరీ, ప్రధాన వేదిక, పార్కింగ్, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం సంబంధిత సూచిక బోర్డులు, రూట్ మ్యాప్, ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సభావేదిక వద్ద భద్రతా ఏర్పాట్లపై జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్పతో చర్చించారు.

చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 11 మందిపై అనుమానం వ్యక్తం చేసిన బాధితుడు ప్రసాద్‌బాబు

సీతమ్మధార: దొండపర్తి ప్రాంతం బాలాజీ మెట్రో రెసిడెన్సీలోని ఫ్లాట్ నంబర్ 102లో శుక్రవారం రాత్రి జరిగిన చోరీ కేసును పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఇంట్లోని బీరువాలో 150 తులాల బంగారు నగలు చోరీకి గురైన సంగతి తెలిసిందే. డీసీపీ క్రైం వెంకటరత్నం ఆధ్వర్యంలో ఏడీసీపీ గంగాధర్ శనివారం చోరీకి గురైన ఇంట్లో బీరువాను పరిశీలించారు. బీరువాపై ఉన్న వేలిముద్రలను క్లూస్ టీం సేకరించింది. ఫ్లాట్ బయట ఉన్న సీసీ ఫుటేజీను పోలీసులు పరిశీలించారు. ఫ్లాట్ యాజమాని, విశ్రాంత తపాలా అధికారి జనపాల ప్రసాద్‌బాబుతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ మధ్య కాలంలో వారి ఇంటికి వచ్చిన వారి వివరాలు అడిగారు. కాగా.. బాధితుడు 11 మందిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి.. 11 మందిపై విచారణ ప్రారంభించారు. ఇందులో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు 'సాక్షి'తో మాట్లాడారు. యలమంచిలిలో బంధువుల వివాహానికి శుక్రవారం సాయంత్రం బయలుదేరామని, ఆభరణాల కోసం బీరువాలో లాకర్ తెరిచినట్లు చెప్పారు. అయితే అందులోని 150 తులాల ఆభరణాలు కనిపించలేదన్నారు. తమ కుమార్తె స్నేహితులైన భార్యాభర్తలు జనవరి 29, ఫిబ్రవరి 19న ఇంటికి వచ్చి వెళ్లారన్నారు. రెండోసారి వచ్చినప్పుడు బాత్రూం వెళ్లి బెడ్ రూం తలుపులు వేసి.. కొద్దిసేపటి తర్వాత వచ్చారన్నారు. ఇంటికి వచ్చిన వారిలో అనుమానం ఉన్న 11 మందిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కొద్దిరోజుల కిందట విదేశీ పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత బీరువా చూశామని.. బంగారు నగలు ఉన్నాయన్నారు. తర్వాత మళ్లీ శుక్రవారం సాయంత్రం చూశామని, కనిపించలేదని వివరించారు.



ఈ బీరువాలోని నగలు చోరీకి గురయ్యాయి



బాధితుడు ప్రసాద్‌బాబు

యాదవ భవన్‌కి భూమి పూజ నేడు

డాబాగార్డెన్స్: యాదవ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేయనున్నట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జిల్లా యాదవ సంఘం శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ ఎండాడ దిశ పోలీస్ స్టేషన్ సమీపంలో 50 సెంట్ల భూమి కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త, రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డి భూమి పూజ చేయనున్నారని చెప్పారు. తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే యాదవ భవన్ కోసం ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చానని గుర్తు చేశారు. కౌన్సిల్ ఆమోదం తీసుకుని భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. యాదవ సంఘం నాయకుడు గొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ యాదవ భవన్‌కి రూ.25 కోట్ల విలువైన భూమి కేటాయించడం హర్షణీయమన్నారు. భూమి పూజలో మంత్రులు కనుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొంటున్నట్టు తెలిపారు. జిల్లా యాదవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు మాట్లాడుతూ విశాఖలో గల యాదవులకు భవనం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో మేయర్ హరి వెంకటకుమారి సహకారంతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భూమి కేటాయించిందని చెప్పారు. జీవో 450 ద్వారా భూమి ఇచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి యాదవుల మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో సంఘం యువజన అధ్యక్షుడు పల్లా దుర్గారావు, సారిపల్లి గోవింద్, ముప్పల లక్ష్మి సురేష్, పీతల గోవింద్, గుంటుబోయిన రవికుమార్, మన్యాల శ్రీనివాస్, పీతల వాసు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ హరి వెంకటకుమారి

తీరంలో ఆధ్యాత్మిక శోభ

బీచ్‌రోడ్డు: మాఘ పౌర్ణమి సందర్భంగా సాగరతీరం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు శనివారం తెల్లవారుజాము నుంచే తీరానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. సముద్రుడికి పూజలు నిర్వహించారు. నూతన వధూవరులు, దంపతులు బ్రహ్మముడులు వేయించుకుని పుణ్యస్నానాలు చేశారు. కుటుంబంలో అకాల మరణం చెందినవారికి తర్పణాలు వదిలారు.

'సిద్ధార్థ్‌రాయ్'ను ఆదరిస్తున్నారు

హీరో దీపక్ సరోజ్

బీచ్‌రోడ్డు: సిద్ధార్థ్‌రాయ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తోందని హీరో దీపక్ సరోజ్ అన్నారు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో శనివారం చిత్ర యూనిట్ విజయోత్సవం జరుపుకుంది. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ ఈ సినిమాను అర్జున్‌రెడ్డి, యానిమల్ చిత్రాలతో ప్రేక్షకులు పోల్చుతున్నారని.. కానీ ఆ సినిమాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు. క్లైమాక్స్ బాగా ఆకట్టుకుందని.. ఈ సినిమా విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. హీరోయిన్ తన్వి నేగి మాట్లాడుతూ నిర్మాత ఫణి నమ్మకం నిజమైందని, దర్శకుడు తన పాత్రను బాగా మలిచారని కొనియాడారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకురాలు, హీరో తల్లి పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

గోపాలపట్నంలో వైశ్యరాజు జ్యువెలర్స్ ప్రారంభం

గోపాలపట్నం: గోపాలపట్నంలో వైశ్యరాజు జ్యువెలర్స్ షోరూం ప్రారంభమైంది. ఈ నగల దుకాణాన్ని శనివారం శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ప్రారంభించారు. షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి యజమానులను ఆశీర్వదించారు. ఎంవీపీ బిల్డర్స్, ఎస్టేట్స్ ప్రతినిధి జామి భోజరాజు మొదటగా నగలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వైశ్యరాజు ఫాల్గుణరాజు మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఆఫర్‌గా ఆరు శాతం తరుగుకే బంగారు ఆభరణాలు అందిస్తున్నామన్నారు. ఈ ఆఫర్ 9 గ్రాములపైబడిన బంగారు ఆభరణాల కొనుగోలుకు వర్తిస్తుందన్నారు. ఎక్స్ఛేంజ్‌పై అన్ని రకాల ఆభరణాలు పొందవచ్చన్నారు. వెండి వస్తువుల కొనుగోలుపై కిలోకి రూ10వేల తగ్గింపు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కొనుగోలుదారులు వినియోగించుకోవాలని కోరారు. డైరెక్టర్లు వైశ్యరాజు భద్రగిరి, వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



షోరూంను ప్రారంభిస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

VEHICLE FOR SALE
09/2022 ISUZU Vehicle, Model: S-CAB 2WD HR in good condition is for sale. Contact ✆ 9866664046

FLATS FOR SALE
3 BHK 1600 SFT E/F, 4th ఫ్లోర్, 2 ఫ్లాట్స్ Nos. 410, 411, 2 లిఫ్ట్, కార్ పార్కింగ్, జనరేటర్, ఎండాడ 100 ఫీట్ రోడ్డుకు చేరువలో MVV గ్రీన్ గార్డెన్స్ నందు అమ్మకం. NO GST
రెడీ టు ఆక్యుపై
✆ 98851 15765 & 73821 91178

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
✆ 8184815118, 8520957200

FLATS FOR SALE
new 1350 sft WEST facing only @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn. MADHAVADHARA
Ready to occupy
9849999393, 9550255999

FLATS FOR SALE @ MADHURAWADA Opp. WESTSIDE 300 Mtrs from NH-5, Jathara Jn.
3BHK, 1460 Sft, West Facing
Max. loan facility
SUMO HEIGHTS, VIZAG
✆ 6281747059, 9866862798

FLATS FOR SALE
2 BHK FLAT 1040 Sft. with Car Parking
Launching Offer 27.5 Lakhs only
Nr.SHEELANAGAR (Jaggarajupeta), GWK
80144 77999, 84650 60666

FLAT FOR SALE
- 2 BHK FLATS, 750 Sft, @ Seethammadhara, Ambedkar Nagar
- 3 BHK FLATS, 1500 Sft, @ Pedda Rushikonda

East / West Facing available
aminities : Car Parking, Lift
Siva Sai Constructions & Developers
83281 37314, 90102 14783

Education

- **Inter Bi.P.C. Pass!** Join BPT (Doctor) & B.Sc MLT Courses in Prathipadu, Kakinda Dist., Dr. YSRUHS & APSAHP Council. Recognised. ✆ : 73864 86669, 80741 36818 [R-253]
- **అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG** /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835. [HA-1267]

COACHING CENTRE
- **IAS and IPS (Civil Services)** Coaching at your Home. Daily 90 Minutes Class+Study Material + Exams. Ph : 94910 80280 [V- 11746]

DISTANCE EDUCATION
- పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్ : 99639 78632 [V- 2407]

ONE SITTING
- **BLiSc, MLiSc, MBA, MCA Admissions** in AU & Nagarjuna University. Failed / Discontinued Students can Complete Degree in One Sitting. Ph : 79972 96796 [V-11868]

Real Estate

FLAT FOR SALE
- **2BHK Flat sale : GF : A4, Prince Apartment, Opp. R&B Road side, Muralinagar Road, NH-5, Vizag. Ph : 81791 04157, 91778 76683** [V- 9497]
- **Flats For Sale 2BHK 1050 Sft, East & West Facing Flats, Near Sujatha Nagar, Vepagunta Area. Ph: 99088 51659, 85005 28563** [V- 1783]
- **3BHK, 4 Bath, Pooja, Store 1510 Sq.ft. Car Parking, East Facing** 100% Vastu 5 year Old In RTC Colony, **Near to Bus Depot, Madhurawada, Vizag. Cont : 93930 03003** [V-11595]
- లంకెలపాలెం RK లేఅవుట్, 2BR, 925 Sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6389]
- **Brand New Super DLX 3 B/R Flat 1900 Sft N/F 1st Floor 2 Casset A/C in Hall @ MVP Colony Sector-1. Ph : 98485 36092** [V-5462]
- **3 BHK DLX Flat 1673 Sft N/F,** Each Floor One Flat Sound & Sound Layout, **Bakkannapalem, Madhurawada. Ph : 98485 36092, 95505 11155** [V-5461]
- పెందుర్తి మహిళా ప్రాంగణం అఖిలేశ్వరి హాస్పటల్ దగ్గర 2BHK 990 Sft వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, NE కార్నర్, 40' రోడ్స్, నార్త్, ఈస్ట్ ఫేసింగ్, HDFC లోన్స్. ఫోన్ : 92466 28802, 93965 58800 [V- 6388]
- **2 BHK ఫ్లాట్ అమ్మకం:** దువ్వాడ సైమన్‌నగర్, ఓషన్ గ్రీన్స్, మహానదిబ్లాక్, ఫ్లాట్ నెం. 407 (1166 Sft) అమ్మకం. ఉ. 9 నుండి -మధ్యాహ్నం 1 గం. లోపు సంప్రదించండి. ✆ 98487 52471 [B-1264509]
- **1065 Sft, 1125 Sft 2BHK P.M pelam last bus stop 1495 Sft Gayatri College back gate Cont: 9440129192, 9908718999** [C-1242743]
- **Ready to Occupy : Harsha** Residency 2 BHK E/W, 1200 sqft. + Car Parking, Full Furnished Solar Energy, 80' Feet Road, Venkatadri nagar, Sujata nagar, VSP 8764366909 [HA-96601]

HOUSE FOR SALE
- పెందుర్తి జుత్తాడ & అక్కిరెడ్డిపాలెంలో G+3 (గ్రూప్ హౌస్) N/F, 1200 Sft 30 ఫీట్‌రోడ్ కార్ పార్కింగ్ సి.సి.కెమెరాలు బ్యాంక్‌లోన్ సదుపాయం NH-16 దగ్గరలో. ఫోన్: 99493 47651, 85229 04114 [V-797170]
- *** 214 Sqy N/E @ 2.20 Cr * 289 Sqy W/F 2 Floors @ 3.5 cr @ Madhurawada. A to Z Real Estate. Ph : 95421 56666** [V-5439]
- **VUDA 3BHK Duplex House for Sale. 2400 Sft. With Car Parking at Sujathanagar Teachers Layout. Ph : 98482 15235, 0891-2558326** [V- 797181]
- పెందుర్తి - జుత్తాడలో 100 చ॥గ॥ E/N/Fలో సెల్లార్ + 2 BHK & మెయిన్ రోడ్డును ఆనుకొని S/E- 111, 98 చ॥గ॥లో షాపులు + 2 BHK - ఇల్లులుతో అమ్మకం. ఫోన్: 70750 16888 [V-3034]
- పెందుర్తి - మారుతి షోరూం వెనుక సాయిపురం లేఅవుట్‌లో 125 చ॥గ॥ S/F (1), N/F (2) సెల్లార్ + 2 BHK క్రొత్త ఇల్లులు అమ్మకం. లోన్ సౌకర్యం. ఫోన్ : 99854 49346, 98853 57879 [V-3027]
- **400 Sq.yds (60x60) House South** Facing For Sale at Sujathanagar 300 Meters From BRTS Per Sq.yds : 62000. Cont : 99599 13209, 90003 08662 [V-11703]
- శృంగవరపుకోట, విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పెద్ద వీధిలో 3 అంతస్తుల కొత్త Building ప్రతి అంతస్తు 1000 చ॥అ॥ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 6300443687 [S-1260545]

LAND FOR SALE
- 10 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. విజయనగరం జిల్లా, బాడంగి మండలం, కోడూరు గ్రామం. ఫోన్ : 93984 79721, 94403 05444 [V- 2411]
- **JV Agraharam, 17 cents, East facing, 60 x 120, Road Facing at Dorathota, Bheemili. Ph : 89781 41616** [V- 1935]

www.sakshi.com

PROPERTY FOR DEVELOPMENT
- **Gopalapatnam Yellapuvani Palem in S.No.** 93/1 in 750 Sqy Under Const. 4700 Sft Slab Done Cellor G+2 GVMC Approved. 3.25 cr Outright Sale or Development. Wattsup Only : 79975 83399 [V-11724]

PLOT FOR SALE
- పరవాడ మండలం, నునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్డ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్ : 99896 01514 [V- 2390]
- **220 Sq.Yds VUDA Approved Plot For Sale at Gudivada Village, Near Avanthi Engg. College, Tagarapuvalasa. Ph : 92900 76667** [V-2383]
- **North East Corner 1200 Sq Yards VUDA Approved Plot Boyapalem 300 mts to National Highway. Cont : 91825 95262** [V- 11734]
- సబ్బవరం మండలం లగిశెట్టిపాలెం మెయిన్ రోడ్డుకు ఆనుకొని వున్న లే అవుట్‌లో 188 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు. (No మీడియేటర్స్) డైరెక్ట్ పార్టీ. ఫోన్ : 99482 86429 [V- 6416]
- **GVMC** అప్పికొండ బీచ్‌రోడ్డులో 9 లక్షలకే 133 గజాలు 150 ప్లాట్స్ కలవు. దగ్గరలో ఇల్లులు బస్సులు, బజారు అన్ని సౌకర్యములు కలవు. ఫోన్ : 81217 60605 [V-796982]
- కొత్తవలస నుండి 6KM దూరంలో లచ్చంపేట గ్రామంలో టీనా గార్డెన్స్‌లో లే అవుట్‌లో 173, 176, 363 గజాలు వెస్ట్ ఫేసింగ్‌లో (30 ఫీట్ రోడ్), గజం : 2999/- మాత్రమే. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 94402 41936, 83281 97290 [V- 797171]
- **VUDA 350 (N) Sq.yds SVLND** (Phase-1) Simhapuri Colony, VUDA 267 N/W CMR Layout, Kapuluppada **MNR - 93931 20181, 76758 73076** [V-11867]
- **Rusikonda - bheemili Beach Road** Nr. Kapuluppada - Chepaluppada 500-1000 Sqyds Rs.13,000/- & VUDA Plot 200 Sqyds Rs. 20,000/- Syd. Ph : 88229 09999 [V- 3625]
- తగరపువలసలోని చిట్టివలస జ్యూట్ మిల్ సమీపంలో 123 చ.గజాల ఉత్తర ముఖం కలిగిన ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి: 6281715679, 8897570953 [WB-47467]
- **APHB PLOT 33x40,** Opp. Gayatri Medical College, 80 feet Road, Back side of Chandramohan Gardens, Kommadi, Marikivalasa Jn, VSP. ✆ 9440012161 [S-1260457]

డాక్యుమెంట్ పోయినది
సాయిస్వంత్ గెంబలి అను నేను ఎంబాసి అపార్ట్‌మెంట్, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం నివాసిని. నేను తేది. 17-02-2024న ఆశీల్‌మెట్ట నుండి ఆర్.టి.సి. కాంప్లెక్స్‌కు వెళ్తున్నప్పుడు నాచే విక్రయించబడి దీపాలి పరస్రామక పేరుతో గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 2309/2009 పోగొట్టుకున్నాను. దొరికినవారు 8089890237 సెల్ నంబర్‌లో సంప్రదించి తిరిగి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

RESTAURANT FOR SALE
- విశాఖపట్నం నగరం నడిమధ్య మంచిగా (రన్నింగ్ కండీషన్‌లో) నడుస్తున్న రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ఫోన్ : 91772 55744, 94414 67090, 73862 99555 [V-797131]

TO - LET
- **3 BHK, East Facing, With Car Parking, 2 Lifts,** C-Block, Flat : 301, Sri Lakshmi Apartments, Sree Complex, In - Between Medicover and CMR Function Hall, Facing Hiway, Venkojipalem. Ph : 97013 47893 [V- 797130]

Services

ALCOHOL
- త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 96528 99899. [HA-899]

BUSINESS OFFER
- ద్వారక ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం. ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710 [G-1438]

GOLD LOANS
- **లోకేష్ గోల్డ్ లోన్స్ :-** బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

TOURS & TRAVELS
- **KSN** శర్మ టూర్స్ సంపూర్ణ భారతదేశ యాత్ర, ముక్తినాథ్, పశుపతీనాథ్, చార్‌ధామ్, మానస సరోవర్, అమర్‌నాథ్, 12 జ్యోతిర్లింగములు, 5 ద్వారకలు బయలుదేరు తేది 26-5-2024 ఆదివారం. గమనిక : వైశాఖ శుద్ధ ఏకాదశి 19-5-24, 20 తేదీలలో నైమిశారణ్యంలో లక్ష వత్తీ వ్రతం కలదు. సంప్ర : 94403 67464 [V- 694]

CHANGE OF NAME
I, GOKEDA JAYA KUMAR (Old Name) S/o Gokeda Pydithalli, Residing at D.No.GF-7, Block-155, Jnnurm Colony, Marikavalasa, New Colony, Paradesipalem, Visakhapatnam-531163, AP. Have changed my name from GOKEDA JAYA KUMAR (Old Name) to GOKEDA VIJAY KUMAR (New Name), hence forth I am being Called as GOKEDA VIJAY KUMAR (New Name) for all purposes.

T.V. REPAIR
- **SVS TV రిపేర్స్ : 83677 16961** LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 3 సం॥ వారంటీ కలదు. [V-797189]

Wanted

- కోయంబత్తూర్‌కు చెందిన కంపెనీ ప్రొడక్ట్స్ **Pvc Water Taps, Pvc Tank Covers,** G.I.manhole Covers ప్రొడక్ట్స్, సూపర్ స్టాకిస్ట్ పరిధిలో పనిచేయుటకు మండలాల వారీగా డీలర్స్ కావలెను. తక్కువ రేటు, తక్కువ పెట్టుబడి. ఫోన్ : 78010 03940, 79811 00940 [V-11756]
- బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్, ప్రోసెసింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. వయస్సు : 28 సం॥లు లోపు, జీతం : 20K to 30K, భోజనం వసతి కలదు. ఫోన్ : 70956 48206 [V- 786713]
- ఏన్షియన్స్ కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు, **M/F** వయస్సు: 18+, ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి వున్న వారు మాత్రమే సంప్ర॥ 8019520131 [G-8693]
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9059663584. [M-1233855]
- మా స్వచ్ఛంద సేవా సంస్థ నందు పర్మినెంట్ వాలంటీర్స్‌గా పనిచేయుటకు M/F స్టాఫ్ కావలెను. జీతం : 11,000+వసతి కల్పించబడును. Qlf : 7th (to) 10th, చదువురానివారికి కూడా అవకాశం కల్పించబడును. ఫోన్ : 95056 62194 [V- 6417]
- **Wanted Experience Telecallers for Collections Visakhapatnam. Contact Number : 77805 31213** [V-11855]
- **OYO Hotel** లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు రూమ్ బోయ్స్ కావలెను. ఫుడ్ మరియు Accommodation కల్పించబడును. M.V.P.Colony. ఫోన్ : 70364 88899 [V- 786720]
- 2 వీలర్ మెకానిక్ వర్క్ షాపులో పనిచేయుటకు 18-40 సం॥ లోపు ఉత్సాహవంతులైన హెల్పర్స్ కావలెను. టైమింగ్స్ : 9AM to 7PM. జీతం : 12 వేలు, ఏరియా : అల్లిపురం. ఫోన్ : 93468 23506 [V- 786719]
- శివశక్తి ఇంజనీరింగ్ కంపెనీలో పనిచేయుటకు లేడి మేనేజర్ (F) కావలెను. అర్హత : కంప్యూటర్ అనుభవం ఉండవలెను. వయస్సుతో నిమిత్తం లేదు. ఫోన్ : 77949 12511 [V- 796983]
- MVP కాలనీలో బోటిక్‌లో వర్క్ చేయుటకు Exp. Sales Girls (10th క్లాస్) మరియు Store Incharge (డిగ్రీ) Min. కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి. ఫోన్ : 91331 17788, 96662 57859 [V- 797192]
- టిఫిన్ సెంటర్‌లో పనిచేయుటకు దోస మరియు ఇడ్లీ మాస్టర్ కావలెను. సంప్రదించండి : 98487 09850, 91828 28978 [V- 797191]
- బ్యూటీషియన్ కోర్సు : బ్యూటీ అడ్వాన్స్ కోర్స్, **Nail ART,** మేకప్ కోర్సెస్ కూడా నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. ఫోన్ : 83746 02666, 99633 57389 [V- 797121]
- ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతి, యువకులు మరియు గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. అర్హత : డిగ్రీ, జీతం : 10,000/- నుండి. ఫోన్ : 99491 29054 [V-1934]
- విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర : 92462 34599 [V-3005]
- **Vizagలో 18 సం॥ చరిత్ర కలిగిన కంపెనీ** Expansion కొరకు 30 సం॥పై బడిన M/F, House Wives, Rtd Persons, Customer Relationship Managers కావలెను. Sal + Incen కలదు. ఫోన్ : 70139 58349 [V-3032]
- నూతనంగా ప్రారంభం అయిన మా బ్రాంచ్ అల్లూరి సీతారామరాజు విగ్రహంకి దగ్గర్లో గల ప్రముఖ అగ్రగామి సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. 1). AGM - M/F, 2). మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్ : M/F, 3). టీమ్ ఇన్‌చార్జ్ స్త్రీలకు మాత్రమే. అర్హత : Govt, PVT, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగంలో పనిచేయువారు. వయస్సు : 35, ఆదాయం + ఇతర అలవెన్స్‌లు. ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూ : ఈరోజు, రేపు. 99854 61280, 94405 59401 [V-692]
- **Fresco Trading Company లో** పనిచేయుటకు **Executives** కావలెను. **12,000 + Incentive. Qlf : Inter +. Cont : 98498 89553** [V-3824]
- **Hotel Receptionist, Age : Below 35 Yrs** with Hindi and English Skills, Salary : 15,000+, Walk in Interview at Hotel Winsar Park, Vizag. Ph : 98495 81868 [V- 11722]
- సీతమ్మధారలో గల మెడికల్ షాపులో ఫుల్ టైమ్ పనిచేయుటకు 2 సం॥లు మెడికల్ రిటైల్‌లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్ : 98665 39693 [V-11835]
- వైజాగ్‌లో 20 సం॥ నిరంతరంగా కొనసాగుతున్న ప్రముఖ కంపెనీకి కొత్తగా Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F, House Wifes, Rtd Persons, Managers కావలెను. Sal : Incen. అందించబడును. ఫోన్ : 95737 58576 [V-2991]
- గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]
- బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మేసేజ్‌లు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12463 [M-1233799]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18k ఫోన్. 91609 00024 / 96404 00073 [HA-1254]
- **URGENT REQD - AREA SALES MANAGERS (50 positions), YAGILE SOFTWARE SOLUTIONS PH: 8639659091, 6303469359** [HA-09412]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167534]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.